ధాన్యం మిల్లులకు తరలించాలి

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

- కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా
- జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్‌లో కొనుగోలు కేంద్రం పరిశీలన

జగిత్యాల, మే 20: కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధికారులను ఆదేశించారు. జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రాత్రి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం తూకం వేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఏదైనా సమస్య వస్తే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు వసతులు కల్పించాలన్నారు. అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీవో సంపత్ రావు, పంచాయతీ కార్యదర్శి, తదితరులున్నారు.

ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష

జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 419 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 319971.720 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 303989.040 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించినట్లు పేర్కొన్నారు. రైతులు అధైర్యపడొద్దని, ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు.

నేడు విద్యుత్ అంతరాయం

జగిత్యాల రూరల్, మే 20: జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామంలో మంగళవారం ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కోరుట్ల, మే 20: వెంకటాపూర్ సబ్ స్టేషన్‌లోని సాయిబాబా వ్యవసాయ ఫీడర్ పరిధిలో మంగళవారం విద్యుత్ లైన్ల కింద చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతులు చేపడుతున్నట్లు ఏఈ శ్యామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని డీ-40 కెనాల్ ఏరియా, సాయిబాబా ఆలయం వెనుక ప్రాంతం, మాదాపూర్ కాలనీ, సంగెం రోడ్డు, కావేరి గార్డెన్ నుంచి పట్వారి డైరీ ఫామ్ వరకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు.

నిప్పంటుకొని విద్యుత్ తీగలు, పైపులు దగ్ధం

సారంగాపూర్, మే 20: బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన చల్ల లక్ష్మణ్ పొలంలో సోమవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని విద్యుత్ మోటర్‌కు సంబంధించిన వైర్లు, పైపులు దగ్ధమయ్యాయి. సుమారు రూ. 20 వేల నష్టం జరిగినట్లు లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు.

పాఠశాలల్లో వసతుల కల్పనపై సమీక్ష

జగిత్యాల రూరల్: వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో రమాదేవి

ఇబ్రహీంపట్నం, మే 20: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో వసతుల కల్పనపై ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో అభివృద్ధి పనులను జూన్ 12లోగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామాలను వారానికి రెండుసార్లు ప్రత్యేకాధికారులు పర్యవేక్షించాలన్నారు. సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పారిశుధ్య పనులు పకడ్బందీ చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, మండల వ్యవసాయాధికారి దీపిక, ఎంపీవో కృపాకర్, పశువైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ మల్లేశ్, ఏపీవో కొమురయ్య, పంచాయతీరాజ్ ఏఈ అరుణ తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి, మే 20: పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టే అభివృద్ధి పనులపై ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్‌రావు, ఎంపీవో మహేందర్, పీఆర్ ఏఈ శంషేర్‌అలీ, ఐకేపీ ఏపీఎం సమత, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్, మే 20: జగిత్యాల రూరల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం ఎంపీడీవో రమాదేవి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీవో రవిబాబు, ఏఈ రాజమల్లయ్య, ఎంఈవో గాయత్రి, పశువైద్యాధికారి నరేశ్, ఏపీఎం గంగాధర్, పర్యవేక్షకుడు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All
WANTED
★బుక్ పబ్లికేషన్‌లో పని చేయుటకు లేడీ టీచర్ ట్రైనర్స్ (3) కావలెను. డిగ్రీ, ప్రీ ప్రైమరీ/ ప్రైమరీ బోధన అనుభవం, జర్నీ ఇష్టం ఉండాలి. లాంగ్వేజ్ స్కిల్స్. M. 7382733795, Peddapalli, GDK.
NTW-14429
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సామాజిక తనిఖీలపై సమన్వయ సమావేశం

కథలాపూర్, మే 20: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండలంలో చేపట్టిన ఉపాధిహామీ సామాజిక తనిఖీలపై రీసోర్స్ పర్సన్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఈ ఏడాదిలో రూ. 3 కోట్లతో ఉపాధిహామీ పనులు చేపట్టామన్నారు. వీటికి సంబంధించిన రికార్డుల ప్రకారం తనిఖీలు ఉంటాయన్నారు. తనిఖీలకు వచ్చే రీసోర్స్ పర్సన్లకు గ్రామాల్లో సిబ్బంది సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శంకర్, ఏపీవో రాజేందర్, ఈసీ లక్ష్మయ్య, ఎస్ఆర్పీ భగవంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

కథలాపూర్ కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఆర్డీవో ఆనంద్‌కుమార్

కథలాపూర్, మే 20: మండలంలోని దుంపేట, కథలాపూర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఆర్డీవో ఆనంద్‌కుమార్ సోమవారం పరిశీలించారు. ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. తేమశాతం పరిశీలించి త్వరగా తూకం వేయించాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ ముంతాజి బొద్దీన్, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నాగేశ్ ఉన్నారు.

లక్ష్మీనరసింహస్వామి నవరాత్రోత్సవాలు

స్వామి వారికి తులసీ ఆకులు తీసుకువస్తున్న అర్చకులు

ధర్మపురి, మే 20: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారి నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారికి లక్ష తులసీ అర్చన పూజా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని, పూజలు చేశారు. ఇక్కడ దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, వేదపండితులు బొజ్జ రమేశ్‌శర్మ, ముత్యాల శర్మ, ప్రవీణ్‌కుమార్‌శర్మ, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

డివిజన్ కార్యదర్శిగా అంజయ్య

అంజయ్యకు నియామకపత్రం ఇస్తున్న వెంకటేశ్వర్లు

మెట్‌పల్లి రూరల్, మే 20: జాతీయ బీసీ సంక్షేమ సంఘం మెట్‌పల్లి డివిజన్ కార్యదర్శిగా సాదుల్ల అంజయ్య నియమితులయ్యారు. ఈమేరకు సంఘం జిల్లా కార్యనిర్వహణాధికారి నల్ల వెంకటేశ్వర్లు సోమవారం అంజయ్యకు నియామకపత్రం అందజేశారు. సంఘం జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు నరేశ్ ఆదేశాల మేరకు నియామకం చేపట్టినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

జిల్లా నోడల్ అధికారి తిరుమల రావుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న విద్యుత్ అధికారులు

జగిత్యాల, మే 20: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని జిల్లా నోడల్ అధికారి తిరుమల రావు అధికారులను ఆదేశించారు. పట్టణంలోని విద్యుత్ ప్రగతి భవన్‌లో జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో సోమవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల రావు మాట్లాడుతూ, అన్ని కేటగిరిలకు చెందిన విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా, నాణ్యతతో కూడిన విద్యుత్ సరఫరా చేయడానికి సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, 33కేవీ, 11 కేవీ లైన్లు పద్ధతి ప్రకారం నిర్వహణ చేపట్టాలన్నారు. వినియోగదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అధిక లోడ్ ఉన్న చోట సర్వే చేసి అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు వెంటనే పంపాలని సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు సత్యనారాయణ, తిరుపతయ్య, కే గంగారాం, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

30 నుంచి హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాలు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, కొండగట్టు ఆలయ అధికారులు

- కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా
- ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల, మే 20: కొండగట్టులో ఈనెల 30 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. జయంత్యుత్సవాలకు సంబంధించిన ఆహ్వాన ప్రతులు, పోస్టర్‌ను సోమవారం ఆమె తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, ఉత్సవాల సందర్భంగా ఆలయంలో హోమం, ప్రత్యేక పూజలు, అర్చనాది సేవలతో పాటు ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, కలెక్టరేట్ ఏవో హన్మంత రావు, కొండగట్టు ఆలయ ఈవో చంద్రశేఖర్, డిప్యూటీ ఈవో అంజయ్య పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కోరుట్ల, మే 20: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ లైఫ్ సైన్స్, ఫిజికల్ సైన్స్, బీఏ ఉర్దూ మీడియం కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వాసవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దోస్త్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, మొదటి విడుత ఈనెల 29వ తేదీ వరకు ప్రవేశాలు పొందవచ్చని సూచించారు. కళాశాలలో చేరే విద్యార్థినులకు కళాశాల ఆవరణలో, విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వసతి గృహ సదుపాయం ఉన్నట్లు తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 83412 08221, 85000 93263లో సంప్రదించాలని కోరారు.

నేడు 'రైతునేస్తం'

సారంగాపూర్, మే 20: మండల కేంద్రంలోని రైతువేదిక మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటలకు సంబంధించి వివిధ అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు మండల వ్యవసాయాధికారి తిరుపతి నాయక్, ఏఈవో వెంకటేశ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలి

ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న ఏవో వినీల

పెగడపల్లి, మే 20: రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని మండల వ్యవసాయాధికారి వినీల సూచించారు. మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలతో పాటు స్థానిక సహకార సంఘంలో సోమవారం ఆమె తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ, జనుము, జీలుగ విత్తనాలను సాగు చేసి కలియ దున్నితే భూసారం పెరుగుతుందని తెలిపారు. సహకార సంఘాల్లో జనుము, జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



బాధిత కుటుంబసభ్యులకు నగదు అందజేస్తున్న నాయకులు

కోరుట్ల, మే 20: పట్టణానికి చెందిన ఇందూరి నరసింహచారి ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబసభ్యులను సోమవారం తెలంగాణ రైతు సంక్షేమ సమితి నాయకులు పరామర్శించి, రూ. 10 వేలు అందజేశారు. కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జస్టిస్ బెజ్జూరం చంద్రకుమార్, సమితి సభ్యులు సూర్యకిరణ్, రవికుమార్, అజయ్, క్రాంతికుమార్, నరేశ్, సతీశ్, సుఖీభవ ఆర్గనైజేషన్ ప్రతినిధులు నాగరాజు, శేఖర్, అరుణ్‌కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

మండలాధ్యక్షుడిగా హరిప్రసాద్

హరిప్రసాద్‌కు నియామక పత్రం ఇస్తున్న జిల్లా బాధ్యులు

కథలాపూర్, మే 20: మండలంలోని పోతారం గ్రామానికి చెందిన పులి హరిప్రసాద్‌ను బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడిగా నియమిస్తూ సంఘం జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షుడు వెంకటేశ్వర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. హరిప్రసాద్ సేవలను గుర్తించి మండలాధ్యక్షుడిగా నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా, తన నియామకానికి కృషి చేసిన జిల్లా ప్రతినిధులకు హరిప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

జగిత్యాల రూరల్, మే 20: జాబితాపూర్ గ్రామానికి చెందిన మొగిలి పాక ప్రసాద్ జగిత్యాలకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. జగిత్యాల రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సెల్‌ఫోన్ ఆచూకీ గుర్తించారు. సోమవారం ప్రసాద్‌కు ఎస్ఐ సుధాకర్ సెల్ ఫోన్ అప్పగించారు.

పచ్చిరొట్ట విత్తనాలు

కొడిమ్యాల, మే 20: మండలంలోని కొడిమ్యాల, పూడూర్, తిర్మలాపూర్ గ్రామాల సింగిల్ విండో సొసైటీల్లో, కొడిమ్యాల, తిర్మలాపూర్ ఆగ్రోస్ కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయాధికారి పర్ల పల్లి జ్యోతి తెలిపారు. 30 కిలోల బ్యాగ్ ధర రూ. 1116 ఉన్నట్లు పేర్కొన్నారు. అవసరమున్న రైతులు ఆధార్ కార్డు, పట్టా పాసుపుస్తకం జిరాక్స్ ప్రతులతో సంప్రదించాలని సూచించారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

ఎస్‌విని కేసుల వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు

కథలాపూర్, మే 20: కథలాపూర్ పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ ఉమామహేశ్వర్ రావు సోమవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, నమోదైన కేసుల పురోగతి గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మండలంలో శాంతిభద్రతల సమస్యలపై చర్చించారు. స్టేషన్‌కు వచ్చే వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. కేసులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎస్ఐ నవీన్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

జేఎన్టీయూ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా ప్రభాకర్

ఉత్తర్వు పత్రం అందుకుంటున్న ప్రభాకర్

కొడిమ్యాల, మే 20: నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా కళాశాల ఈసీఈ విభాగం హెచ్‌వోడీ ప్రభాకర్‌ను సోమవారం నియమించారు. ఈ మేరకు హైదరాబాద్ జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన కామాక్షి ప్రసాద్ హైదరాబాద్ కళాశాల ఆర్‌అండ్‌డీ డైరెక్టర్‌గా నియమించారు. రెండు రోజుల్లో ప్రభాకర్ బాధ్యతలు స్వీకరిస్తారని కళాశాల వర్గాలు తెలిపాయి.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

సారంగాపూర్, మే 20: మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సోమవారం ఏపీఎం రాజయ్య పరిశీలించారు. కొనుగోళ్ల వివరాలు తెలుసుకున్నారు. సెంటర్లలో ధాన్యం నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, తాలు, తప్ప లేకుండా చూడాలని సూచించారు. లక్ష్మీదేవి పల్లి, సారంగాపూర్ సెంటర్లలో ధాన్యం పూర్తి స్థాయిలో కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమాల్లో ఐకేపీ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వేదికపై పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు

కోరుట్ల, మే 20: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2003-2006 విద్యా సంవత్సరంలో డిగ్రీ పూర్తయిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను ఆహ్వానించి సన్మానించారు. సహపంక్తి భోజనం చేసి, యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అంతకుముందు రాజేందర్‌రెడ్డి అనే పూర్వ విద్యార్థి పీహెచ్‌డీ సాధించగా శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాసవి, అధ్యాపకులు వెంకన్న, తిరుపతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

24న పాలిసెట్

జగిత్యాల, మే 20: ఈనెల 24న పాలిసెట్ నిర్వహిస్తున్నట్లు ఎస్‌కేఎన్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్, పాలిసెట్ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ అరిగెల అశోక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సుమారు 2000 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికంటే గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించమని తెలిపారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ప్రదానం

ప్రతిభా పురస్కారాలతో విద్యార్థులు

మెట్‌పల్లి, మే 20: పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్‌లో ప్రతిభ చూపిన తమ సామాజిక వర్గానికి చెందిన 40 మంది విద్యార్థులకు సోమవారం ప్రతిభా పురస్కారాలను ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి మైలారపు లింబాద్రి, పట్టణాధ్యక్షుడు మైలారపు రాంబాబు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి రవి, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, కోశాధికారి లక్ష్మీనారాయణ, వాసవి గార్డెన్స్ కమిటీ అధ్యక్షుడు కోట కిరణ్‌కుమార్, విద్యాకమిటీ అధ్యక్షుడు పడిగెల శ్రీనివాస్, వాసవి మాత ఆలయ కమిటీ అధ్యక్షుడు చాట సురేశ్, సేవాదళ్ అధ్యక్షుడు దొంతుల సంతోష్, యువజన విభాగం, సాంస్కృతిక, మహిళా కమిటీ అధ్యక్షులు కేదార్‌నాథ్, లవకుమార్, నవీన్, మధుమిత, నందయ్య, మహేశ్, శిరీష, లక్ష్మి, సంతోషిణి పాల్గొన్నారు.

అందుబాటులో వరి విత్తనాలు

జగిత్యాల టౌన్, మే 20: పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో వరి విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు శాస్త్రవేత్తలు డాక్టర్ గోన్యా నాయక్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మధుకర్ ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల రైస్-1 (జేజీఎల్ 24423) దొడ్డు రకం ఫౌండేషన్ విత్తనం 25 కిలోలకు రూ. 1100, జగిత్యాల రైస్-2 (జేజీఎల్ 28545) సన్న రకం ఫౌండేషన్ విత్తనం 20 కిలోలు రూ. 960, జగిత్యాల రైస్ -3 (జేజీఎల్ 27356) మిక్కిలి సన్న రకం ఫౌండేషన్ విత్తనం 15 కిలోలు రూ. 750, జేజీఎల్ 33124 సన్న రకం పీఆర్‌సీ 20 కిలోలు రూ. 960, జేజీఎల్ 28639 దొడ్డు రకం పీఆర్‌సీ 25 కిలోలు రూ. 1100కు విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు సెల్ నంబర్ 97015 92326, 96183 91562, 99088 50198లో సంప్రదించాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ

జగిత్యాల రూరల్, మే 20: గోపాల్‌రావుపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఈనెల 23వ తేదీ వరకు ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు. ఇక్కడ రైతులు తదితరులు పాల్గొన్నారు.

గోదాంలను పరిశీలించిన అదనపు కలెక్టర్

గోదాంను పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

కొడిమ్యాల, మే 20: గౌరపూర్‌లోని గోదాంలను సోమవారం అదనపు కలెక్టర్ రాంబాబు పరిశీలించారు. తహసీల్దార్ రాజమణి, ఆర్ఐ కరుణాకర్, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ అధికారులు తదితరులున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

మల్లాపూర్, మే 20: వేంపల్లి గ్రామంలో శివాలయం నిర్మాణానికి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రూ. 20 వేలు జమ చేసి సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. బీఆర్ఎస్ నాయకులను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు